## విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:12 | volume: 1 , Issue: 12 | శనివారం 9 అగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## ట్రంప్‌తో ఎలా వ్యవహరించాలో నరేంద్రమోదీకి చెబుతా



- ఇజ్రాయెల్ ప్రధాని...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ఎలా వ్యవహరించాలనే అంశంపై తాను భారత ప్రధాని నరేంద్ర మోదీ కి కొన్ని సలహాలు ఇస్తానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు చెప్పారు. నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ ఇద్దరూ తనకు అత్యంత సన్నిహితులని, కాబట్టి తాను వారికి సాయపడగలనని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్న భారత జర్నలిస్టుల బృందంతో నెతన్యాహు మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఇద్దరూ నాకు మంచి స్నేహితులు. ట్రంప్‌తో డీల్ చేసే విషయంలో మోదీకి కొన్ని సలహాలు ఇవ్వాలనుకుంటున్నాను. అయితే ఆ విషయాలను నేను బహిరంగంగా కాకుండా పర్సనల్‌గా చెబుతా' అని నెతన్యాహు అన్నారు. త్వరలోనే తాను భారత్‌లో పర్యటించాలని ఆశిస్తున్నట్లు నెతన్యాహు తన మనసులోని మాటను బయటికి చెప్పారు. భారత ఉత్పత్తులపై అమెరికా అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో నెతన్యాహు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత వస్తువులపై ఇప్పటివరకు ఉన్న 25 శాతం సుంకాలను 50 శాతానికి పెంచనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అంతేగాక రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేయకపోతే మరిన్ని ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నెతన్యాహు స్పందిస్తూ.. అమెరికా-భారత్ మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని, సుంకాల సమస్యను ఇరుదేశాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆకాంక్షించారు. భారత్-అమెరికా మధ్య సమస్య పరిష్కారమైతే అది ఇజ్రాయెల్‌కు కూడా మేలు చేస్తుందని నెతన్యాహు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు పూర్తి సహకారం అందిస్తామని నెతన్యాహు హామీ ఇచ్చారు. నిఘా సమాచారాన్ని పరస్పరం పంచుకుంటూ కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఇదిలావుంటే గురువారం ఇజ్రాయెల్‌లోని భారత రాయబారి జేపీ సింగ్‌తో నెతన్యాహు సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చించినట్లు సమాచారం.

## విద్వేష రాజకీయాలు తనకు ఇష్టం ఉండదని స్పష్టీకరణ



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును అరెస్ట్ చేసి జైల్లో పెట్టాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎర్రవల్లిలోని ఆయన ఫామ్‌హౌస్‌ను చర్లపల్లి కేంద్ర కారాగారంతో పోల్చారు. కేసీఆర్‌ను జైలుకు పంపుతారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు రేవంత్‌రెడ్డి ఆ విధంగా స్పందించారు. జైలులో ఖైదీలను పోలీసులు ఎలా పర్యవేక్షిస్తారో, కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూడా అదేవిధంగా పోలీసుల పర్యవేక్షణ ఉంటుంది. జైలులో ఖైదీలను కలవడానికి సందర్శకులు ఎలా వస్తారో, అప్పుడప్పుడు రాజకీయ నాయకులు కూడా ఆయన్ను కలవడానికి ఫామ్‌హౌస్‌కు వెళ్తుంటారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు. విద్వేష రాజకీయాలు చేయడం తనకు ఇష్టం లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జరుగుతుందని రేవంత్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఖాళీ కాగానే బీఆర్ఎస్ నాయకులు నైతిక విజయం సాధించామని ప్రకటనలు చేయడంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం




హనుమకొండ: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు.కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## ఆదాయపు పన్ను బిల్లు 2025 ఉపసంహారణ





- ఆగస్ట్ 11న కొత్త వెర్షన్ బిల్లు ప్రవేశం...

న్యూఢిల్లీ: ఈ ఏడాది ఫిబ్రవరిలో లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆదాయపు పన్ను బిల్లు 2025ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించింది. సెలెక్ట్ కమిటీ సిఫార్సులతో ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు కొత్త వెర్షన్‌ను సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు 2025ను ఫిబ్రవరి 13న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అయితే 4,500 పేజీలకు పైగా ఉన్న ఈ బిల్లుపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. 285 సూచనలు చేశాయి. దీంతో సెలక్ట్ కమిటీకి ఈ బిల్లును పంపారు. కాగా, ఈ కమిటీ జూలై 21న పార్లమెంటుకు తన నివేదికను సమర్పించింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆదాయపు పన్ను బిల్లు 2025ను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెనక్కి

మిగితా 7లో...

## ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపించింది.. 9 కోట్లు కోల్పోయిన వృద్ధుడు...



ముంబై: ముంబైలో సైబర్ క్రైం ఘటన జరిగింది. 80 ఏళ్ల వృద్ధుడిని ఓ మహిళ దారుణంగా మోసం చేసింది. రెండున్నర ఏళ్లలో అతను 9 కోట్లు కోల్పోయాడు. ఆ సమయంలో 734 సార్లు ఆన్‌లైన్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. ప్రేమ, నమ్మకంతో నటిస్తూ ఆ మహిళ మోసం చేసినట్లు తెలుస్తోంది. ఒకే ఒక్క మహిళ.. నాలుగురి పేర్లతో ఆ వృద్ధుడిని ట్రాప్ చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. 2023 ఏప్రిల్‌లో షార్వీ అనే మహిళలకు ఫేస్‌బుక్‌లో ఆ వృద్ధుడు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపాడు. కానీ ఆ రిక్వెస్ట్‌ను ఆ మహిళ తిరస్కరించింది. కొన్ని రోజుల తర్వాత షార్వీ అకౌంట్ నుంచి ఆ వృద్ధుడికి ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. ఇక ఆ ఇద్దరూ ఫోన్ నెంబర్ల ద్వారా చాటింగ్ చేసుకున్నారు. ఫేస్‌బుక్ నుంచి వాట్సాప్‌లో చాటింగ్ మొదలుపెట్టారు. భర్తకు దూరంగా ఉంటున్నట్లు షార్వీ ఆ వృద్ధుడికి చెప్పింది. నెమ్మదిగా అతన్ని డబ్బులు అడిగింది. పిల్లలు ఆరోగ్యంగా లేరని చెబుతూ అతనికి టోకరా వేసింది. కొన్ని రోజుల తర్వాత కవిత అనే మహిళ కూడా ఆ వృద్ధుడితో వాట్సాప్‌లో చాటింగ్ మొదలుపెట్టింది. షార్వీకి స్నేహితురాలిని అని చెప్పుకున్నదామె. ఫ్రెండ్ కావాలనుకుంటున్నట్లు పేర్కొన్నది. ఆ తర్వాత అసభ్యకరమైన మెసేజ్‌లను పంపించింది. ఆమె కూడా డబ్బులు అడగడం ప్రారంభించింది. ఆ ఏడాది డిసెంబర్‌లోనే దినాజ్ పేరుతో మరో మహిళ ఆ వృద్ధుడితో చాటింగ్ చేసింది. షార్వీ సోదరిని అని చెప్పుకున్నది. షార్వీ చనిపోయిందని, ఆస్పత్రి బిల్లు కట్టాలని ఆ వృద్ధుడిని డబ్బులు అడిగింది. షార్వీతో సంభాషించిన వాట్సాప్ చాటింగ్ స్క్రీన్‌షాట్లను పంపి దినాజ్ బెదిరింపులకు పాల్పడింది. ఆ వృద్ధుడి నుంచి డబ్బులు వసూల్

మిగితా 7లో...

## జ్యువెలరీ షాపు సిబ్బందిపై యాసిడ్ చల్లి..



- నగలు చోరీకి దొంగలు యత్నం..

చెన్నై: ఇద్దరు దొంగలు జ్యువెలరీ షాపులో చోరీకి ప్రయత్నించారు. ఒక వ్యక్తి షాపు సిబ్బందిపై యాసిడ్ చల్లాడు. నగలు లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే యజమాని, మహిళా సిబ్బంది చాకచక్యంగా ఆ వ్యక్తిని పట్టుకున్నారు. (%=శీఎవతీం ఞ్షతీశీఞూఎఱనూ్ జీవవశ్రీ-శ్రీవతీ ్ఞుటట%) ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. తమిళనాడులోని సేలం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అతూర్‌లోని కడయాధి ప్రాంతంలో ఏవీఎస్ జ్యువెలర్స్ షాపును వైతీశ్వరన్ నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి 8.45 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు కస్టమర్లుగా నటిస్తూ ఆ షాపులోకి ప్రవేశించారు. కాగా, వైతీశ్వరన్, ఆయన భార్య సెల్వ లక్ష్మి, మహిళా ఉద్యోగి వసంతి వారికి నగలు చూపించారు. ఇంతలో ఒక వ్యక్తి అకస్మాత్తుగా వారిపై యాసిడ్ పోశాడు. బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించాడు. దీంతో వైతీశ్వరన్, ఆయన భార్య, మహిళా ఉద్యోగి ప్రతిఘటించారు. ఒక వ్యక్తిని పట్టుకున్నారు.మరోవైపు మరో వ్యక్తి గన్ ఎక్కుపెట్టి బెదిరిస్తూ ఆ షాపు నుంచి బయటకు పారిపోయాడు. అయితే స్థానికులు అతడ్ని వెంబడించారు. సుమారు కిలోమీటరు దూరం వరకు అతడి వెనుక పరుగెత్తారు. చివరకు ఆ వ్యక్తిని పట్టుకున్నారు. అతడి చేతిలో ఉన్న రివాల్వర్‌ను లాక్కున్నారు. కాగా, ఈ సమాచారం తెలిసిన పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఆ ఇద్దరు దొంగలను అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఆ షాపులోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ఆధారాలు చూపించు, లేదంటే క్షమాపణ చెప్పు....



- ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై బండి సంజయ్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం...
- 48 గంటల్లోగా క్షమాపణ చెప్పాలని గట్టిగా డిమాండ్...
- లేకపోతే పరువునష్టం దావా వేస్తానని తీవ్ర హెచ్చరిక...
- త్వరలోనే లీగల్ నోటీసులు పంపుతామని వెల్లడి...
- బండికి కనీస పరిజ్ఞానం కూడా లేదంటూ ఘాటు విమర్శలు...
- బండి సంజయ్ పై కేటీఆర్ ఫైర్...

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై చేసిన ఆరోపణలను 48 గంటల్లోగా వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తానని కేటీఆర్ గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు త్వరలోనే ఆయనకు అధికారికంగా లీగల్ నోటీసులు పంపనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాజకీయ లబ్ధి కోసమే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి ఒక్కటంటే ఒక్క ఆధారం ఉన్నా బయటపెట్టాలని సవాల్ విసిరారు. కేవలం తన ఢిల్లీ బాస్‌లను మెప్పించడం కోసమే బండి సంజయ్ ఇలాంటి వీధి డ్రామాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తీరుపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తికి ఇంటెలిజెన్స్ పనితీరుపై కనీస అవగాహన అటుంచి, సాధారణ పరిజ్ఞానం కూడా లేదు. ఆయన వ్యాఖ్యలు హద్దులు మీరుతున్నాయి అని విమర్శించారు. ఢిల్లీ బాస్‌ల చెప్పులు మోసినంత సులభం కాదు బాధ్యతాయుతమైన మంత్రి పదవిని నిర్వహించడం, అంటూ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ చేస్తున్న అసత్య ప్రచారాలు ఆయన స్థాయిని మరింత దిగజార్చుతున్నాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

## కామెర్లతో యువతి మృతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో చేతబడి చేశాడనే అనుమానంతో యువకుడిని కొట్టి చంపిన బంధువులు. మూఢ నమ్మకాలపై ప్రభుత్వం పలు విజ్ఞాన వేదికలు స్వచ్ఛంద సంస్థలు పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో ఇంకా అమానుష ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం లో భూసరాయి గ్రామంలో గంగి అనే విద్యార్థిని పదవ తరగతి చదువుతున్నది. ఆమె కామెర్లతో బాధ పడుతూ చికిత్స పొందుతోంది.. రోజులు గడుస్తున్న కామెర్లు ముదిరిపోతున్నాయి తప్ప తగ్గటం లేదు. చికిత్స పొందుతూ రెండు రోజులు క్రితం మృతి చెందింది.. రాజు చేతబడి

మిగితా 7లో...

## మచ్చ బొల్లారం లో నాలుగు నెలలుగా వాటర్ లీకేజ్ రోడ్లు గుంతల మయం



**మేడ్చల్ జిల్లా ,ఆగస్టు 8,మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం ఎంజి నగర్ కాలనీలో గత నాలుగు నెలలుగా కొనసాగుతున్న వాటర్ పైప్ లైన్ లీకేజ్ సమస్య కారణంగా రోడ్లు పూర్తిగా గుంతల మయంగా మారాయి. పలు మార్లు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎం డబ్ల్యూ బ్ల్యూ ఎస్ ఎస్ బి) అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. ఈ సమస్యను మహమ్మద్ జావేద్, శోభన్, వెంకట్, దేవేందర్,మహేష్,ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో తక్షణమే స్పందించి మెట్రోపాలిటన్ వాటర్ సప్లైఅండ్ సీవరేజ్ బోర్డు సంబంధిత అధికారులకు రెండు రోజులలో ఈ ఒక పనిని రెండు రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. 133 డివిజన్ మచ్చ బొల్లారం కార్పొరేటర్ జితేందర్ నాథ్ స్పందిస్తూ.గతంలోనే వాటర్ బోర్డ్ అధికారులకు వినతి పత్రం అందజేశాము. ఫోన్ ద్వారా కూడా సమస్యను తెలియజేశారు.మొత్తం మచ్చ బొల్లారం ప్రాంతానికి రోజుకు 14 లక్షల లీటర్ల నీరు సరఫరా అవుతోంది. వాల్వు రంధ్రం ఏర్పడడంతో వాటర్ వాల్ లీకేజ్ వల్ల పెద్ద మొత్తంలో నీరు వృథాగా పోతోంది. దీనివల్ల రోడ్లు గుంతలు ఏర్పడ్డాయి తీవ్రంగా దెబ్బతిన్నాయి ప్రజలు రోడ్డుపై ప్రయాణించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు.ప్రస్తుతం వీధుల్లో నడవడానికి కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో వాహనదారులు వృద్ధులు, మహిళలు, చిన్నారులు జారిపడి పడిపోవడం వంటి ప్రమాదాలు నెలకొన్నాయి. వాహనదారులు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు.స్థానికులు డిమాండ్ చేస్తూ వాటర్ బోర్డ్ అధికారులు తక్షణమే స్పందించి లీకేజ్‌ను సరిచేయాలి. రోడ్ల మరమ్మతులు చేపట్టి భద్రత కల్పించాలి అనిహౌతెలిపారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతం



**పెబ్బేరు. ఆగస్టు08(మన వార్త ప్రతినిధి)**
పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి సన్నిధానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతమహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదటగా అమ్మవారికి అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వందలాదిమంది మహిళలచే అమ్మవారి నామస్మరణ పలికిస్తూ, మంగళ హారతులతో ప్రత్యేక పూజలతో వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే. ఈశ్వర్, అన్న ప్రసాద వితరణ చైర్మన్ కర్నాటి శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు పున్న.శ్రీనివాసులు, వీరబోజ్జ చారి, కిషోర్, ప్రదీప్. మధు. బుజ్జి. వేణు. నారాయణ, గుర్రంగడ్డ బాలరాజు. పండ్ల రాజు, శాంతన్న,అనిల్. కళ్యాణ్, బాలగౌడ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కౌకూర్ మహాదేవ్‌పురలో త్వరలో సీసీ రోడ్లు



**-మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చొరవతో. లి....**

**మేడ్చల్ జిల్లా ఆగస్టు 8 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** :మల్కాజ్గిరి నియోజకవర్గం లోని కౌకూర్ మహాదేవ్‌పుర ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన సీసీ రోడ్ల నిర్మాణం త్వరలోనే సహకారంకానుంది . ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఈ ప్రాంతంలోని అంతర్గత రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, స్థానికులకు ప్రయాణం చాలా కష్టంగా మారింది. ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో నివాసితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానికుల విజ్ఞప్తికి స్పందిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ ఇంజనీర్ రఘు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుడిమెళ్ల మల్లికార్జున్, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మహాదేవ్‌పుర ప్రాంతాన్ని సందర్శించారు. రోడ్ల దుస్థితిని పరిశీలించిన అనంతరం,పాత ధ్వంసమైన రహదారుల స్థానంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందనే హామీని అధికారులు ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ. ప్రజల సౌకర్యం కోసమే మేము కట్టుబడి ఉన్నాం. నాణ్యమైన మౌలిక వసతులందించడం మా ప్రధాన లక్ష్యం. మహాదేవ్‌పురలో రోడ్ల పనులు త్వరలో ప్రారంభమవుతాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్కువ సమయంలో పూర్తి చేస్తాం అని తెలిపారు. కౌకూర్ ప్రాంత అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్న 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కి స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డి. ఇ రఘు, అంజి రెడ్డి,సోను కుమార్, శివరాజ్, బజరంగ్ దళ్ యువజన సంఘం సభ్యులు కిరణ్, అరిఫ్, అహ్మద్, శివ, మణీష్, హరినాథ్, ఆదిత్య, సందీప్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14 న కరీంనగర్ లో బీసీ గర్జన...



**-బీసీ రిజర్వేషన్లతో ప్రజలను మోసం చేస్తుంది కాంగ్రెస్....**

**-ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్.....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజు ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ , కులగణాలు పేర్ల తో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ ధర్నాకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ , రాహుల్ గాంధీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సొంత నాయకులే రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారు. కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం ఇస్తన్నవు..మరి ఆ మాట ఎక్కడికి పోయిందన్నారు. బీసీలకు మంత్రి పదవులు , కార్పోరేట్ పదవులు ఎన్ని ఇచ్చావని ప్రశ్నలను కాంగ్రెస్ పై సంధించారు. ఈనెల 14 తేదీన కరీంనగర్ లో పార్టీల కతీతంగా బీసీ గర్జన నిర్వహించబోనున్నామని తెలిపారు. బీసీలను దళారులను చేసింది పార్టీ కాంగ్రెస్ నే అన్నారు. అఖిల పక్ష నాయకులతో ధర్నా నిర్వహిస్తే , బీసీ రిజర్వేషన్ అమలు అయ్యేదని మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అతీకం లక్ష్మీ నారాయణ గౌడ్ , పట్నం రమేష్ , కర్రె వెంకటయ్య , ఓం ప్రకాష్ , ర్యాకల శ్రీనివాస్ , కస్తూరి పాండు , వీరేశం , మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి రాఖీ కట్టిన బిఆర్ఎస్ మహిళా నాయకురాలు



**మేడ్చల్ జిల్లాఆగస్టు 8 మన వార్త ప్రతినిధి అంతోని :** రాఖీ పౌర్ణమి సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అక్కచెల్లెళ్ల బంధానికి ప్రత్యక్ష సాక్షిగా నిలిచారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్‌కు చెందిన మహిళా నాయకురాలు ఆయనకు రాఖీ కట్టి తమ మధ్య ఉండే ఆదరణ,విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆ మహిళా నాయకురాలు ఆప్యాయంగా రాఖీ కట్టి, ఎమ్మెల్యే చేతికి తిలకధారణ చేసి, మిఠాయిలు తినిపించారు. ఈ పర్వదినాన్ని ఆమె ఎంతో సాంప్రదాయబద్ధంగా, సోదర భావంతో జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పందిస్తూ అమ్మాయిలు, మహిళలు సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు. మహిళల రక్షణ, సంక్షేమం నా మొదటి కర్తవ్యం. ఈ రాఖీ నాకు బాధ్యతను గుర్తు చేస్తుంది,అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ మహిళా నాయకులు సూలోచన, సరిత, శారద దేవి, ఉషశ్రీతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ హృద్యమైన ఘటన అందరికీ మధురానుభూతిని మిగిల్చింది అన్నారు.

## ఏఆర్ కె కిచెన్ కిచెన్ లైవ్ కాన్సెప్ట్‌తో మైనంపల్లి చేతుల మీదుగా గ్రాండ్ ఓపెనింగ్



**మేడ్చల్ జిల్లా ఆగస్టు 8 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ లోని ఏఆర్ కె కిచెన్ కిచెన్ లైవ్ కిచెన్ కాన్సెప్ట్‌తో కిస్తమ్మ ఎన్‌క్లేవ్,నాగిరెడ్డి చౌరస్తా,యాదమ్మ నగర్ లో గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ముఖ్య అతిథిగా 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్ కార్పొరేటర్, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి (అసోసియేట్ ప్రెసిడెంట్), సూర్యకిరణ్, ఉదయ్ కుమార్, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, వెంకట్, సంతోష్ రెడ్డి, బబితా, శశికళ, గాయత్రి, నర్సింగ్ రావు, రాజా నర్సింహ రెడ్డి, విష్ణు, కేబుల్ శేఖర్, వరుణ్, శివ, బి. రమేశ్, జనార్ధన్, మధు తదితరులు పాల్గొన్నారు. ఏఆర్ కె కిచెన్ కిచెన్ లైవ్ కిచెన్ కాన్సెప్ట్‌తో నడుస్తున్న ఈ భోజన సముదాయం టిఫిన్స్, భోజనాలు (మీల్స్), కర్రీ పాయింట్స్, బిర్యానీలు, ఆర్డర్‌పై క్యాటరింగ్ వంటి విభిన్నమైన సేవలను అందిస్తోంది. ఈ సంస్థను నడుపుతున్న ప్రొప్రైటర్ అకాల కొండల్ తమ నాణ్యతతో,సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ప్రారంభించారు.

## వర్షాలు కారణంగా ఇబ్బందులు : రాజీవ్ వీకర్ సెక్షన్‌ను పరిశీలించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ఆగస్టు 8 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** నగరంలో ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో అల్వాల్ 134 డివిజన్ లోని రాజీవ్ వీకర్ సెక్షన్లో వృక్షం కూలిపోవడంతో పాటు మురిగినీటి వరద ప్రవాహం కారణంగా సాధారణ జీవనం దెబ్బతిన్నది. ఈ పరిస్థితిని స్వయంగా గమనించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి)మేనేజర్ చారి తో పాటు శేఖర్, అరిఫ్, రేణుక, హనుమంత్, అఫ్జల్, రెహ్మత్, యాదగిరి, సాజిద్ లతో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పడ్డ చెట్టును వెంటనే తొలగించేందుకు అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రత కాపాడటమే ప్రాధాన్యతగా తీసుకుని, తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మురుగునీటి నిలిచిన ప్రాంతాల్లో చికాకు కలిగించే బ్లాకేజీలను తొలగించి, శుభ్రపరచి, దుష్పలితాలు రాకుండా క్రిమినాశన చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ప్రజల సమస్యలపై సత్వర చర్య తీసుకుంటూ, బాధ్యతగా స్పందిస్తున్న కార్పొరేటర్ చర్యలకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్రిడ్జిల రాకపోకలపై డైవర్షన్ ఏర్పాట్లు చేపట్టాలి...



**-వరద ఉధృతిలో ఎవరిని అనుమతించవద్దు...**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**

**-పోచంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్.....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**
మూసీ పరివాహక ప్రాంతంలో కాజ్ వేలు , వాగులు , బ్రిడ్జిల రాక పోకలపై అప్రమత్తంగా ఉంటూ , డైవర్షన్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని , వరద ఉధృతి ఉన్నప్పుడు ఎవరినీ అనుమ తించవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు బీబీనగర్ పోచంపల్లి మధ్యలో ఉన్న రుద్రవెల్లి వద్ద మూసి కాలువ వద్ద వరద ఉధృతిని పరిశీలించడం జరిగింది. నిన్న కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా అధికారులను అప్రమత్త చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరగలేదని వర్షాలు ఆగి పోయేంత వరకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. హిమాయత్ సాగర్ లో నీటిని విడుదల చేసిన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మూసి వరద ప్రవాహం ఎక్కువ గా ఉందని నిన్న రాత్రి రోడ్డు పై నుండి వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రోడ్డును కూడా మూసివేశారని అన్నారు. రెవెన్యూ , పోలీస్ యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉంటూ ఓవర్ ఫ్లో అవుతున్న చెరువులు వాగుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు వంకలు దాటనియ్య రాదని , ప్రవహిస్తున్న వరదనీటిలో వెళ్లకుండా చూస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నపుడు రోడ్డు దాటడం లాంటివి చేసి ప్రమాదాలు తెచ్చుకోకూడదని తెలిపారు. ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా రెవెన్యూ యంత్రంగా మొత్తంకూడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసు కుంటున్నారని తెలిపారు. మూసీ నది నుండి ప్లాస్టిక్ సీసాలు , ప్లాస్టిక్ సంచులు వ్యర్థాలు తూముల వద్ద అడ్డుగా వచ్చాయని వాటిని వెంటనే క్లియర్ చేయాలని అధికారులను కోరారు. మనం ఎంత ప్లాస్టిక్ వ్యర్థాలు ఉప యోగిస్తున్నామో తెలుస్తుందన్నారు. గ్రామ పంచాయతీలలో శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసాలు ఉండొద్దని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ప్రజలు కాచి చల్లార్చిన వాటర్ నే త్రాగాలన్నారు. గ్రామపంచాయతీ అధికారులు గ్రామాలపై నిరంతరం దృష్టి పెట్టి దోమలు ప్రబలకుండా వర్షపు నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. మూగ జీవాలకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. అనంతరం పోచంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిభూ భారతి రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఫైల్స్ క్లియర్ చేశారని , ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయో పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగంగా క్లియర్ చేయాలని తహసీల్దార్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి లో పండ్లు పంపిణీ



**జహీరాబాద్, ఆగష్టు 8 (మన వార్త):** జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి పండ్లు పంపిణీ చేశారు. ముందుగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎంపి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఖండెం నరసింహులు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ పాటిల్, నాయకులు భాస్కర్ రెడ్డి, శుక్లవర్ధన్ రెడ్డి, అశోక్ కుమార్, ఖాజా మియా, జహంగిర్, మోతి రామ్, రాములు నేత, యూనుస్, ఇనాయత్, శ్రీను నాయక్, ప్రేమ్ రాథోడ్, వంశీ, విష్ణు, అక్రమ్, మూర్జల్, అతిక్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరుపుకున్న వరలక్ష్మి వ్రతం



**ఆగష్టు8మన వార్త ప్రతినిధి భూషణంగౌడ్** సిద్దిపేట జిల్లా గజ్వేల్ రెండవ వార్డు మహిళలు వరలక్ష్మి వ్రతం ఘనంగా జరుపుకున్నారు ఈ పండుగ సందర్భంగా లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సుఖ సంతోషాలు సౌభాగ్యం కోసం మహిళలు వరలక్ష్మీ వ్రతం చేస్తారు ఈ వ్రతం శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం నాడు జరుపుకుంటారుప్రజలందరూ సుఖసంతోషాలతో పాడి పంటలతో పది కాలాలపాటు చల్లగా ఉండాలని లక్ష్మీదేవి కి పూజ చేసి ముత్తయిదులని పిలిచుకుని దేవి పటానికి కుంకుమ బొట్టు పెట్టి వచ్చిన ముత్తయిదువులకి కుంకుమ బొట్టు ఇచ్చుకున్నారు ఈ ప్రేమలత భానుప్రియ జ్యోతి కావ్య సుజాత సునీత సుష్మిత మమత శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ పనులను పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్



**పెబ్బేరు. ఆగస్టు 08(మన వార్త ప్రతినిధి)**

పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో నిర్మిస్తున్న నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను నాణ్యతగా ఉండేటట్లు పనులు చేపట్టాలని అన్నారు ప్రెస్ క్లబ్ భవనానికిస్థలాన్ని నిర్మాణ నిధులను కేటాయించిన వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాలలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే కృషి చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు మాధవరావు, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి మన్యం, జాతీయ కౌన్సిల్ నెంబర్ శ్రీనివాసులు, రాము, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, బాల్ రాజు, పరశురాం, ఆతిక్ బాషా, నాగరాములు,బలపాల రమేష్, వెంకటేశ్వర గౌడ్, బాలరాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎం హెచ్ ఓ కార్యాలయంలో జరిగిన శిశు మరణ సమీక్ష సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్ట్ 8 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో శుక్రవారండాక్టర్ ఎస్. జయలక్ష్మి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డీఎం హెచ్ ఓ , ఐ డీ ఓ సి పాల్వంచ కార్యాలయంలో శిశు మరణ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ ముకుందేశ్వర్ రావు, డాక్టర్ వి. వీరబాబు (శిశువైద్యుడు), డాక్టర్ సాగరిక (గైనకాలజిస్ట్), ప్రోగ్రామ్ ఆఫీసర్ యు. తేజశ్రీ, డాక్టర్ పుల్లా రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో శిశు మరణాలను తగ్గించే వ్యూహాలను చర్చించడం ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశ్యం. ఈ సమావేశంలో ప్రసంగించిన డాక్టర్ ఎస్. జయలక్ష్మి, డీఎం హెచ్ ఓ , ముందస్తు గర్భధారణను నివారించడానికి జంటలలో కుటుంబ నియంత్రణ అంతర పద్ధతులను ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు, ఇది శిశు శిశు మరణాలకు గణనీయంగా దోహదపడుతుంది. పిల్లల మరణాలకు ప్రధాన కారణమైన పోషకాహార రక్తహీనతను ఎదుర్కోవడానికి తల్లి శిశు పోషకాహారాన్ని మెరుగుపరచాల్సిన అవసరాన్ని కూడా ఆమె హైలైట్ చేశారు. ఈ సమావేశంలో పిఎచ్సీ మెడికల్ ఆఫీసర్లు, ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్లు జీ . నాగబుష్నం, సి హెచ్ ఓ కూడా చురుకుగా పాల్గొన్నారు, వారు తమ క్షేత్రస్థాయి అనుభవాలు సూచనలను పంచుకున్నారు.

# చిన్న శంకరంపేటలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు...



**చిన్న శంకరంపేట ఆగష్టు 8 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** శ్రావణమాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతా నిర్వహించుకుంటారు వరలక్ష్మి వ్రతం సందర్భంగా అష్టలక్ష్మిల రూపాలు ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, సంతానలక్ష్మి, విజయలక్ష్మి, గజలక్ష్మి, ఆదిలక్ష్మి, విద్యాలక్ష్మి రూపాలను ఏర్పాటు చేసి వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు, వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తే అమ్మ వారి కృప కటాక్షాలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉంటారని వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తే సౌభాగ్యంగా ఉంటారని అందుకే శ్రావణమాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్నిహోనిర్వహిస్తారు.

# హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్....



**-మిగిలిన పనులు త్వరగా పూర్తిచేసి వారం రోజుల్లోగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి...**

**-నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన జిల్లా కలెక్టర్...**

**-నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచన...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో నూతన ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. శుక్రవారం రోజు బీబీనగర్ నిర్మాణంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. బిల్డింగ్ లో న్న రూమ్ లలో ఇంకా పెండింగ్ లో ఏం పనులు ఉన్నాయని పరిశీలించారు. బిల్డింగ్ ముందు ప్లేస్ లో లెవల్ చేసి , కొత్త గేటు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మిగిలిన పనులు త్వరగా పూర్తిచేసి వారం రోజుల్లోగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సదరు కాంట్రాక్టర్ ని ఆదేశించారు. అనంతరం బీబీనగర్ మండలం కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి డాక్టర్ , సిబ్బంది ఎంత మంది విధులకు హాజరు అయ్యారా పరిశీలించారు. ఈరోజు ఓపికి ఎంత మంది పేషెంట్లు వచ్చారని వైద్యా అధికారులను అడిగి తెలుసు కున్నారు. గత నెలలో ఎన్ని నార్మల్ డెలివరీ అయ్యాయని , ఇంకా ఎన్ని ఈ డి డి లు ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ ల సంఖ్య పెరగాలని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కలిగేలా వైద్యం చేయాలన్నారు. మందుల స్టాక్ ను పరిశీలించారు. అన్ని మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అనంతరం బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నాయ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన నిర్మాణ పనులుకు డబ్బులు పడ్డాయా లేదా , ఏమి అయినా పెండింగ్ ఉన్నాయా అని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు అయిన లక్ష్మమ్మ ఇంటి పనులు పరిశీలించడం జరిగింది. మేస్త్రీకి ఇంటి నిర్మాణానికి ఎంత డబ్బులు తీసుకుంటున్నాడని అడగడం జరిగింది. స్కేర్ ఫీట్ కి 300 రూపాయల కంటే ఎక్కువ ఇవ్వవద్దని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇటుక , సిమెంట్ తక్కువ ధరకే ఇవ్వాలని ఎంపీడీఓ , ఎం ఆర్ ఓ లు షాప్ యజమానులతో మాట్లాడి ధర నిర్ణయించారు అని చెప్పారు. ఇంటి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని లక్ష్మమ్మ కి సూచించారు. డబ్బుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని ప్రతి సోమవారం లబ్ధి దారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ



**-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ బాధావత్ వెంకన్న, ఐఆర్ టిఎస్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 8 (మన వార్త ప్రతినిధి)**

ఈరోజు కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి, జెవిఆర్ ఓ.సి, జెవిఆర్ సి. హెచ్. పి మరియు కొత్తగూడెం జిఎం కార్యాలయం నందు వివిధ విభాగాధిపతులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధావత్ వెంకన్న, ఐఆర్ టిఎస్ సమీక్ష నిర్వహించారు. వారు సింగరేణి నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాను సందర్శించడం జరిగింది ముందుగా వారిని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కొత్తగూడెం ఏరియా తరపున పూల మొక్క మరియు శాలువాతో ఘనంగా స్వాగతించారు. అనంతరం కిష్టారం ఓసీ అలాగే జేవిఆర్ఓసి ఉపరితల గనుల యొక్క మ్యాపుల ద్వారా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ మరియు సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల యొక్క వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిఎం నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి యొక్క రికార్డులను వివరించారు. అనంతరం వారు కిష్టారం ఓసీ, జెవిఆర్ ఓ.సిలను సందర్శించి వ్యూ పాయింట్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం శ్రీ. ఎం.షాలేం రాజుఅడిగి తెలుసుకున్నారు. బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. అనంతరం కిష్టారం ఓసి జేవిఆర్ ఓసిల నందు ప్లాంటేషన్ చేశారు. అనంతరం జెవిఆర్ సి. హెచ్. పి లోడింగ్ పాయింట్ ను సందర్శించి సి. హెచ్. పి నందు రైలు మార్గం ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా గురించి, సైలో బంకర్ నుండి దుమ్ము ధూళి వెలువడకుండా తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు బొగ్గు రవాణాను చేయాలని, బొగ్గు యొక్క గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరాచేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం వారు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం సందర్శించారు ఈ సందర్భంగా వివిధ విభాగాల శాఖాధిపతులు, అధికారులు వారిని పరిచయం చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ప్రతి ఒక్కరూ అంకితభావం పనిచేసి, సంస్థ పురోభివృద్ధిలో భాగస్తులు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిఎం గారితో పాటు ఎస్ ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జేవిఆర్ ఓసి ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ఎంవి. నరసింహారావు, జేవిఆర్ సి. హెచ్. పి డీజీఎం కె. సోమశేఖర్, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాన్ మరియు కొత్తగూడెం ఏరియా ఇతర విభాగాల అధిపతులు, అధికారులుహాపాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీ నివాస్ రెడ్డి



**దుబ్బాక 8 మనవార్త ప్రతినిధి భూషణంగౌడ్**

దుబ్బాక పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక ప్రాంతంలో ఇంత గొప్పగా గుడి నిర్మించుకుని పూజించుకోవడంలో దుబ్బాక ప్రజల కృషి అభినందనీయం అని అన్నారు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు దుబ్బాక ప్రాంత ప్రజలపై ఉండాలి అని పాడి పంటలతో వర్షాలతో ఈ ప్రాంతం విరాజిల్లలి అని ఆకాంక్షించారు

# ట్రాఫిక్ ఇబ్బందులు తీరాలంటే రహదారిపై ఆక్రమణలు తొలగించాలి



**-వీడియో తీస్తున్న రిపోర్టర్‌పై బెల్ట్ షావ్ యజమానీ వాగ్వాదం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 8 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలోని ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా వరుసగా ఏర్పాటైన షాపులు, వాటి ముందు నిలిపిన వాహనాలు రాకపోకలకు పెద్ద ఆటంకం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం పీక్స్ అవర్స్‌లో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోవడం సాధారణమైపోయింది. రిపోర్టర్ పరిశీలనలో ఉద్రిక్తతసమస్యపై స్థానిక మీడియా ప్రతినిధి ప్రత్యక్షంగా పరిశీలన జరిపి వీడియో తీస్తుండగా, అక్కడ ఉన్న బెల్ట్ షాప్ యజమాని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. "వీడియో తీయొద్దు" అంటూ వాగ్వాదానికి దిగారు. రిపోర్టర్‌కు అడ్డుపడుతూ చిత్రీకరణ ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. వ్యాపారుల వాదనతమ షాపుల ముందు వాహనాలు ఆపడం కస్టమర్ల సౌకర్యం కోసం మాత్రమేనని కొంతమంది వ్యాపారులు చెప్పారు. "ప్రభుత్వం పార్కింగ్ సౌకర్యం కల్పిస్తే మేము సహకరిస్తాం" అని కొందరు పేర్కొన్నారు. అయితే మరికొందరు "ఇది సంవత్సరాలుగా అలానే ఉంది, ఇప్పుడు కొత్తగా సమస్య చేయడం ఎందుకు..!" అంటూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించారు. ప్రజల ఆవేదనస్థానికులు మాత్రం ట్రాఫిక్ ఇబ్బందులు తీరాలంటే రహదారిపై ఆక్రమణలు తొలగించాలని, వాహనాలు నిలిపే విధానాన్ని కట్టుదిట్టంగా నియంత్రించాలని, ట్రాఫిక్ పోలీసులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అనేదిహొచూడాలి.

# ఆక్స్ఫర్డ్ ప్రైవేటు పాఠశాలల్లో రాఖీ పౌర్ణమి



**గంభీరావుపేట. ఆగస్టు 8 మన వార్త ప్రతినిధి..**

గంభీరావుపేట. మండలం. విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కడుతూ అన్నయ్య నీవే మాకు రక్ష అంటూ అన్నా చెల్లెలు బంధాన్ని పిల్లలకు వివరిస్తూ స్వీటు పంచుతూ ముందస్తు పండుగను నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి చేపూరి కిషన్ దేవరాజు పద్మజ. పాల్గొన్నారు.

# గణపతి చందా కోసం తాడుతో రోడ్డుకు అడ్డం



**-మహిళకు తీవ్ర గాయాలు....**

**తూప్రాన్ ఆగస్టు 8 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మున్సిపాలిటీలోని ఆబోతు పల్లి వద్ద గణపతి చందా కోసం శుక్రవారం చిన్నారులు రోడ్డుకు అడ్డంగా తాడును కట్టి చందాలు వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో తూప్రాన్ నుండి గుండ్రెడ్డిపల్లి వైపు బైక్ మీద వెళుతున్న వారు తాడును గమనించకుండా ముందుకు వెళ్లడంతో కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో గుండ్రెడ్డిపల్లి కి చెందిన చింతకింది లావణ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. తూప్రాన్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి సిఫారసు చేశారు. ములుగు మండలంలోని లక్ష్మక్క పల్లి ఆర్విఎం ఆసుపత్రికి తరలించగా ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్నట్లు లావణ్య భర్త నారాయణ గౌడ్ తెలిపారు. మండలంలోని చాలా గ్రామాలలో గణపతి చందా కోసం ఇలాంటి మార్గాన్ని ఎంచుకుంటున్న వారికి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**కల్వకుర్తి. ఆగస్టు 8 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి మున్సిపాలిటీ లోని 1వ వార్డ్, 4వ వార్డులలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ లు బృంగి ఆనంద్ కుమార్, మాట్లాడుతూ ప్రతి పేదవాడి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రమ్మ ఇండ్ల ద్వారా నెరవేరుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ తోనే కల్వకుర్తి అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు ఈ కార్యక్రమంలోభూపతి రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ లు బాలు నాయక్, గోరటి శ్రీనివాసులు, హన్మనాయక్, నాయకులు అలీ భాయ్, హరికిషన్ నాయక్, శివ, శేఖర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు



**తూప్రాన్ ఆగస్టు 8 (మన వార్త ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** శ్రావణమాసం మూడో శుక్రవారం తూప్రాన్ మున్సిపాలిటీ మరియు మండలంలో వరలక్ష్మీ వ్రత వేడుకలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళలు తమ ఇండ్లలో అష్టలక్ష్మి లను అందంగా తీర్చిదిద్ది పురోహితుల సమక్షంలో వేద మంత్రోచరణల మధ్య వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. తోటి మహిళలకు పసుపు, కుంకుమ వాయినంగా అందజేసి మొక్కులు తీర్చుకున్నారు. వరాలిచ్చే దేవతగా వరలక్ష్మీ మాతను వేడుకోవడం అనాదిగా వస్తుందని పురోహితులు తెలిపారు.

# ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణకు పటిష్ట చర్యలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు..



**-లాభసాటి ఆయిల్ పామ్ పంట పై రైతులకు అవగాహన కల్పించాలి....**

**వేములవాడ , ఆగస్టు 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, మన దేశ అవసరాలకు సరిపడా వంట నూనె మన దగ్గర పండటం లేదని, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల దేశానికి కోట్లలో నష్టం వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందని, రైతులకు అంతర్ పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, మొక్కలు డ్రిప్ అంతర్ పంటల పై 4 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం దాదాపు ఎకరానికి 52,000 వరకు సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 2 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యం కాగా ఇప్పటివరకు 1135 ఎకరాల గల 322 రైతులు ఆయిల్ పంప్ అంట సాగుకు ఆసక్తి చూపించారని, 99 ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల రిజిస్ట్రేషన్, పరిపాలన మంజూరు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్న రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు రైతుల వాటా డీడీలను సేకరించి సంబంధిత ఏజెన్సీల ద్వారా డ్రిప్ సౌకర్యం సత్వరమే అందేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 2022 సంవత్సరంలో బోయినపల్లి, ఇల్లంతకుంటా, ముస్తాబాద్, వీర్నపల్లి, తంగళ్ల పల్లి మండలాల్లో 292 మంది రైతులు 978 ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేయగా, ఈ ఏడాది 450 టన్నులు లు వరకు రావచ్చని, ఇప్పటి వరకు 14 టన్నులు హార్వెస్టింగ్ చేశారని, టన్ను 18 వేల రూపాయల ధర లభించిందని, పంట దిగుబడి వస్తున్న రైతుల అనుభవాలను కొత్త రైతులకు తెలియజేయాలని, లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట సంబంధించి రైతులు సలహాలు సూచనలు అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 939868240 కు తెలియజేయాలని అన్నారు. పంట లాభం పై అధిక ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత, హార్టికల్చర్ అధికారులు వి. గోవర్ధన్, లోకేష్, కంపెనీ ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేస్ట్ డీకంపోజర్ తయారీపై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు...



**రామాయంపేట ఆగస్టు 8 (మన వార్త ప్రతినిధి నరేందర్)** రామయంపేట పట్టణ శివారులోని రైతు రాజు పొలంలో ఈరోజు వేస్ట్ డీకంపోజర్ ద్రావణం తయారీపై క్షేత్రస్థాయి ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ మాట్లాడుతూ, వేస్ట్ డీకంపోజర్ వాడకం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలను రైతులకు వివరించారు. వేస్ట్ డీకంపోజర్ అనేది ఒక జీవన ద్రావణం అని, ఇది వ్యవసాయ వ్యర్థాలను త్వరగా కుళ్ళింపజేసి విలువైన సేంద్రియ ఎరువుగా మారుస్తుందని ఆయన తెలిపారు. దీనివల్ల పొలంలో సేంద్రియ పదార్థాలు పెరిగి, నేల సారవంతంగా మారుతుందని చెప్పారు. వేస్ట్ డీకంపోజర్ వాడకం వల్ల కలిగే లాభాలనూ సూచించారురసాయన ఎరువులు, పురుగుమందుల ఖర్చు గణనీయంగా తగ్గుతుందనీ. ఒక చిన్న బాటిల్ వేస్ట్ డీకంపోజర్ తో పెద్ద మొత్తంలో కంపోస్ట్ తయారు చేసుకోవచ్చన్నారు, వేస్ట్ డీకంపోజర్ నేలలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుతుంది. ఇది నేల, గాలి, నీరు, ప్రసరించే సామర్థ్యాన్ని మెరుగుపరిచి, భూమిని మరింత ఆరోగ్యంగా ఉంచుతుందని తెలిపారు. వేస్ట్ డీకంపోజర్ తో తయారైన సేంద్రియ ఎరువులు నేలలో నీటిని ఎక్కువ కాలం నిల్వ ఉంచుతాయనీ. దీనివల్ల తక్కువ నీటితోనే పంటలకు తేమ లభిస్తుంది కాబట్టి నీటి వినియోగం తగ్గుతుందన్నారు. పంట వ్యర్థాలను కంపోస్ట్ చేయడం ద్వారా నేలకు అవసరమైన నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయనీ. పర్యావరణ పరిరక్షణ పంట వ్యర్థాలను కాల్చివేయకుండా వేస్ట్ డీకంపోజర్ ఉపయోగించడం వల్ల వాయు కాలుష్యం తగ్గుతుందన్నారు. వేస్ట్ డీకంపోజర్ వ్యవసాయానికి ఒక చక్కని పరిష్కారమని, ఇది పర్యావరణానికి హాని కలిగించకుండా, తక్కువ ఖర్చుతో అధిక లాభాలను అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు వ్యవసాయ శాఖ అధికారులుహొపాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తుగా రక్షాబంధన్..



**-విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు....**

**వేములవాడ , ఆగస్టు 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణంలోని వివిధ స్కూళ్లలో ఘనంగా ముందస్తుగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లలకు ముందు ముందుగా రక్షాబంధన్ విశిష్ట మరియు హిందూ సంస్కృతి సంప్రదాయ వివరించి అనంతరం నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మన ఇద్దరం దేశానికి రక్ష అనుకుంటూ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇందులో విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు, అర్జున్ సింగ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం...



**కల్వకుర్తి. ఆగస్టు 9 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని పోతనపల్లి శేఖర్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %౦% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ కార్యకర్తలు పోతనపల్లి కృష్ణయ్య, బండి లక్ష్మయ్య నాగేంద్రం, మాధవరెడ్డి, మెంట వెంకటేష్, పోతరపల్లి పరుశురాములు, తుమ్మల జంగయ్య ,మల్లేష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



**పెబ్బేరు. ఆగస్టు 08 (మన వార్త ప్రతినిధి)**

తెలంగాణ రాబిన్ హుడ్ ప్రజా వీరుడు పండుగల సాయన్న జయంతిని పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను బానిసత్వం నుండి పెత్తందారీ వ్యవస్థ నుండి విముక్తి చేయడానికి ప్రజలందరి స్వేచ్ఛ,సమానత్వం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం కోసం కులాల,మతాల మధ్య ఐక్యత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు తెలంగాణ బందుక్ ప్రజా వీరుడు పండుగ సాయన్నని పొగిడారు కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్యకార సంఘం నెంబర్ సోప్పరి బీచుపల్లి,ఆంజనేయులు,చిన్న కురుమూర్తి,పెద్ద కురుమూర్తి,వెంకటయ్య,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్...



**-125 మందికి రూ 33.52 లక్షలు మంజూరు...**

**ఇల్లంతకుంట ఆగస్టు 08 (మన వార్తా ప్రతినిధి):**

అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేద మధ్య,తరగతి ప్రజలకు (సీఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం వైద్య ఖర్చులు చెల్లిస్తూ ఆర్థికంగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.శుక్రవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 125 మందికి 33,52,000 రూపాయలు విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం పొందడం గగనంగా మారిందని,దీంతో ప్రజలు సాయం కోసం ఎదురుచూస్తూ విసిగివేసారి పోయారన్నారు.ఇలాంటి పరిస్థితులు ఎదురు కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు.దీంతో క్యాంపు కార్యాలయంలో సమర్పించిన అర్జీలను సత్వరమే ఆన్లైన్ చేయడం ద్వారా త్వరితగతిన ఆర్థిక సహాయం పొందే అవకాశం కలిగిందని ఆయన చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నదని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో 18 విడతలుగా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు.బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని ఆ పార్టీ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండదండలు అందించాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ మద్దతు తెలపాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తీగల పుష్పలత,చిట్టి ఆనంద రెడ్డి తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి ఉత్సవాలు



**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి ఆగస్టు 8 :** శ్రీరంగాపురం మండల కేంద్రంలో పండుగ సాయన్న జయంతి ఉత్సవాలు మత్స సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా ముందుగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు.అనంతరం మత్స్య సహకార సభ్యులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు బానిసత్వం నుంచి విముక్తి నిచ్చి ప్రజలందరూ స్వేచ్ఛ సమానత్వంతో ఉండే విధంగా పండుగ సాయన్న కృషి చేశాడని,కులాల మతాల మధ్య ఐక్యత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘ సభ్యులు,గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఓ.బి.సి.మోర్చా నిరంజన్ గౌడ్ఆధ్వర్యంలోహైదరాబాదులో బండి సంజయ్ మద్దతు



**ఆగస్టు 9 మన వార్త ప్రతినిధి**

ఊర్కొండ మండల కేంద్రం నుండి పాలమూరు మోడీ బండారి శాంత కుమార్ పిలుపు మేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాగులు దాస్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర సహాయ న్యాయశాఖ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ కి మద్దతుగా ఈరోజు ఉదయం హైదరాబాదుకుబయలుదేరడంజరిగింది. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బట్టబయలు చేసే కీలక ఆధారాలతో హైదరాబాదులోని దిల్ కుష్ గెస్ట్ హౌస్ లో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ సంబంధించిన సిట్ విచారణకు కేంద్ర హెూమ్ సహాయక శాఖమంత్రివర్యులు బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ సంబంధించి ఖైరతాబాద్ దిల్ కుష్ గెస్ట్ హౌస్ లో సిట్ విచారణకు ర్యాలీగా బండి సంజయ్ తో పాటు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ యువ నాయకులు దివాకర్ గౌడ్. బీజేవైఎం తెలంగాణ యువ నాయకులు టీ అరవింద్ గౌడ్ . కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్. ఊర్కొండ మండల సీనియర్ నాయకులు తాడేం చిన్న. మహేందర్. తిరుపతి రెడ్డి. రాజ్ నారాయణ రెడ్డి. నాయకులు పాల్గొన్నారు.

## 'వాగ్దేవి'లో రాఖీ పౌర్ణమి సంబరాలు



**చందుర్తి ఆగస్టు 8 ( మన వార్త ప్రతినిధి )** చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు రాఖీ పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ పండగ సోదర సోదరీమణుల అనుబంధానికి చిహ్నం. ఈ పండగ రోజున సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి అతడి క్షేమాన్ని కోరుకుంటుంది. రాఖీ అనగా రక్షణ బంధం, ఇది అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు జరుపుకునే మహెూత్తరమైన పండుగ, చెల్లి తన అన్నయ్య మహెూన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు రక్షణ బంధం కడుతుంది. అన్నా చెల్లెలు లేదా అక్క తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టి ని కట్టడం ఈ పండగ ప్రాధాన్య విశేషం. ఈ విధంగా రాఖీ పండగ ప్రత్యేకత గురించి విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల సిబ్బంది చెబుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## తనకు రాజకీయ ఓనమాలు నేర్పించింది దళితులే...



**-సన్న బియ్యం పంపిణీలో భాగంగా దళిత కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం...**
**-దళిత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత...**
**-కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా...**
**-డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే కుంట నర్సారెడ్డి ...**

**గజ్వేల్ ఆగస్టు 08 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తనకు రాజకీయ ఓనమాలు నేర్పించింది దళితులే కాగా, పార్టీ పరిష్టతకు కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ వారంలో ఒకరోజు దళిత కార్యకర్త కుటుంబ సభ్యులతో సహపంక్తి భోజనం చేయనున్నట్లు డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ దళిత నేత శివులు గృహంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తనను దళిత వ్యతిరేకిగా కొందరు పనిగట్టుకుని ప్రచారం చేయడం దురదృష్టకరమని, అయితే తన రాజకీయ జీవితం వర్గల్ దళితవాడల్లో ప్రారంభమైనట్లు గుర్తు చేశారు. తనకు వారు రాజకీయ ఓనమాలు నేర్పించి కడుపులో పెట్టుకొని కాపాడుకున్నట్లు స్పష్టం చేశారు. వర్గల్ సర్పంచ్ గా తన రాజకీయ జీవితం ప్రారంభం కాగా, చిన్నతనం నుండి దళితులు అయ్యగళ్ళ శంబయ్య, అయ్యగళ్ళ నర్సయ్య, అయ్యగళ్ళ రాజమల్లయ్య, కిష్టనోల్ల వెంకయ్య, కిష్టానోళ్ల సాయిలు, భాగనోళ్ళ ముత్తయ్య, భాగనోళ్ళ నర్సయ్య తదితర 40 కుటుంబాలు తనను వెన్నంటి ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకున్నట్లు చెప్పారు. తన విద్యాభ్యాసం హైదరాబాదులో జరగగా, సెలవు రోజుల్లో గ్రామానికి వచ్చిన తనను దళిత కుటుంబాలే సర్పంచిగా నిలిపి గెలిపించినట్లు చెప్పారు. అనంతరం ఎంపీపీగా, ప్యాక్స్ చైర్మన్గా, డిసిసిబి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేగా గెలుపొందడంలో దళితుల కృషి ఎంతో ఉన్నట్లు చెప్పారు. భూస్వామి కుటుంబం నుండి వచ్చిన తనకు ఆ లక్షణాలు ఎప్పుడూ లేవని పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో భాగంగా దళితుల ఇళ్లలో సహపంక్తి భోజనాలు చేసినట్లు స్పష్టం చేశారు. రాజకీయ ఎదుగుదలతో విమర్శలు సహజమని, అయితే అందులో ఎంతో కొంత నిజం ఉండాలని అన్నారు. రాజకీయాల్లో ఆటు పోట్లు, కష్టసుఖాలు సహజమని, అయితే తనపై వచ్చిన అపవాదు తొలగించుకోవడం తన బాధ్యతంటూ వివరించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, నక్క రాములు, ఎఎంసి డైరెక్టర్ యాదగిరి, సుఖేందర్ రెడ్డి, కుంట్లా లక్ష్మరెడ్డి, డప్పు గణేష్, దయాల యాదగిరి, కర్ణకార్ రెడ్డి, నరసాగౌడ్, కొడకండ్ల నర్సింలు, పేర్క నాగరాజు, నక్క రేగొండ, అజ్గర్, గుంటుకు శ్రీను, కొండల్ రెడ్డి, ఉడెం శ్రీను, గాడిపల్లి శ్రీను, సూకం సురేష్, అరుణ్ తదితరుల పాల్గొన్నారు

## అప్పుల బాధతో యువకుడి మృతి.....



**తూప్రాన్ ఆగస్టు 8 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మండలం దాతర్ పల్లి గ్రామానికి చెందిన చింతల పవన్ కళ్యాణ్ ( 24) అప్పుల బాధ తాళలేక ఈనెల 13 న గడ్డి మందు సేవించాడు. తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం దాతర్ పల్లి గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ ఐటిసి కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అప్పులు పెరిగిపోవడంతో జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు సేవించగా కుటుంబ సభ్యులు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి ఇంటికి తీసుకెళ్లారు. ఈనెల 22న మళ్లీ అస్వస్థ గురి కావడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారని అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినట్లు ఎస్సై తెలిపారు. భార్య పరమేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## అతి తక్కువ కాలంలో జనాదరణ పొందిన పత్రిక మనవార్త దినపత్రిక




**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 8, మనవార్త.**
మనవార్త దినపత్రిక తెలంగాణ స్టేట్ బ్యూరో భాస్కర్ చారి ఆధ్వర్యంలో హైదరాబాద్ మేడిపల్లి ప్రెస్ క్లబ్లో మనవార్త విలేకరుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఈవో భూపతి సంతోష్, డైరెక్టర్ యేబూషి సంపత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈవో భూపతి సంతోష్ విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ మనవార్త దినపత్రిక మనుగడకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అలాగే పత్రిక యాజమాన్యం కూడా ప్రతి ఒక్క విలేకరికి సహకరిస్తుందని, పత్రికా నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా పాటించాలని పత్రిక నియమాల గురించి, పత్రిక మరింత ఎదుగుదల గురించి కొన్ని సూచనలు ఇచ్చారు. అనంతరం తెలంగాణ స్టేట్ బ్యూరో భాస్కర్ చారి మాట్లాడుతూ మన వార్త దినపత్రికలో పనిచేస్తున్న ప్రతి ఒక్క విలేకరి వార్తల మీద మరింత శ్రద్ధ పెట్టాలని దమ్మున్న వార్తలు రాస్తూ ప్రజల మనసులను గెలుచుకోవాలని, ప్రజలకు మరింత చేరువ అవ్వాలని, ప్రతి ఒక్క విలేకరి కృషివల్లే మనవార్త దినపత్రిక అతి తక్కువ కాలంలో జనాదరణ పొందిందని అన్నారు. ఈ పత్రిక సమావేశంలో హైదరాబాద్ విలేకరులు, వివిధ జిల్లాల, మండలాల విలేకరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ..



**జమ్మికుంట, ఆగస్టు 08( మన వార్త ప్రతినిధి ):**
జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మేదరి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మధిర రవీందర్ తల్లి మదిరే రామమ్మ జ్ఞాపకార్థం రెండవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్మికులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సేవలు మరువలేని వని కార్మికుల వల్లే పట్టణం కాలనీలు సుందరంగా ఉంటాయన్నారు. బార్డర్లో జవాన్లు దేశం కోసం పోరాటం చేస్తుంటే మున్సిపల్ కార్మికులు పట్టణ ప్రజల ఆరోగ్యం బాగుండేందుకు వారు అనేక కష్టనష్టాలు ఓర్చుకొని పనిచేస్తుంటారని అలాంటి కార్మికులను గుర్తించుకొని చీరలు పంపిణీ చేస్తున్న మధిర రవీందర్ ను కమిషనర్ అభినందించారు. కార్మికులను ప్రజలు గౌరవించినప్పుడే పట్టణం మరింత సుందరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లి లో కార్డన్ సెర్చ్..




**జమ్మికుంట, ఆగస్టు 08( మన వార్త ప్రతినిధి):**
సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డిసిపి వెంకటరమణ తెలిపారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో తెల్లవారుజామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు డిసిపి వెంకటరమణ తెలిపారు. సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు అని సూచించారు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100 కి ఫోన్ చేయాలని సూచించారు.మాదకద్రవ్యాల గురించి,మహిళలకు రక్షణ గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎలాంటి పత్రాలు లేని 59 ద్విచక్ర వాహనాలను, ఒక ట్రాక్టర్ ను సైజ్ చేశారు.వాహనాలపై వున్న రూ.11145 పెండింగ్ చాలన్ల ను వసూలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీబీ మాధవి సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి వద్దు.. ఆరోగ్యం ముద్దు....




**-పట్టణంలో విస్తృతంగా సామాజిక కార్యకర్త వేణుగోపాల్ ప్రచారం...**
**హుజురాబాద్,జమ్మికుంట, ఆగస్ట్ 08( మన వార్త ప్రతినిధి ):**
గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అంటూ హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ శుక్రవారం పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గంజాయి వద్దు ఆరోగ్యం వద్దు ఆ అనే బోర్డును తన మెడలో వేసుకుని సబ్ రిజిస్టర్ ఆఫీసు ఎస్సార్ ఆసుపత్రి ఏరియా, భరత్ పంప్ ఏరియా, సిరసపల్లి క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు గ్రహీత నలుబాల వేణుగోపాల్ మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని కోరారు. డ్రగ్స్, గంజాయి ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా సమూలంగా అరికట్టాలన్నారు. డ్రగ్స్, నిషేధిత మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, అందుకు అనుగుణంగా ఇటీవల ఉక్కు పాదం మోపుతోందని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడే వైద్య విద్యను అభ్యసిస్తున్న మెడికోలు గంజాయి మత్తులో తూలుతూ గంజాయినీ సేవించడం ఎంతో బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రమక్రమంగా గంజాయి వినియోగం ఇటీవల పెరుగుతున్నట్లు మీడియా ద్వారా తెలుస్తుందని ఇప్పటికైనా పోలీస్ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని వేణుగోపాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి రమేష్, మడుగు రమేష్, కారంకంటి రవీందర్, ఆదిమూలము అజయ్, కొల్లూరి ఆనంద్, పరకాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు



**-రోడ్డుపై వెళ్లే ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలి...**
**-గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్....**
**గజ్వేల్ ఆగస్టు 08 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
రాఖీ పండుగ సందర్భంగా స్టాల్స్ పెట్టి రాఖీలు అమ్ముతున్న చిరు వ్యాపారులు, ఆర్టీసీ కాంప్లెక్స్ దుకాణ యజమానులకు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ రవికుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఎస్ఐలు రఘుపతి, యాదగిరి రెడ్డి, మరియు పోలీస్ సిబ్బందితో కలిసి దుకాణ యజమానులు ట్రాఫిక్‌కు అంతరాయం వచ్చిపోయే వాహనాలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు.రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని వ్యాపారస్తులకు సూచించారు. నిబంధనలు పాటించని వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపు యజమానులు రోడ్డుపైకి ముందుకు వచ్చి వ్యాపారాలు చేస్తున్నారని, దీని వల్ల వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డుకిరువైపులా దుకాణదారులు బండ్లు పెట్టవద్దని సూచించారు. షాపు స్థలం వరకు మాత్రమే రాఖీల దుకాణాలు పెట్టుకొని వ్యాపారం చేసుకోవాలని, పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.రవికుమార్ గజ్వేల్ ఇన్స్పెక్టర్.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు..



**జమ్మికుంట, ఆగస్టు 08( మన వార్త ప్రతినిధి ):**
శ్రావణమాసం వరలక్ష్మి పర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు శుక్రవారం మహిళలు నిష్ఠగా చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి హరికృష్ణ ఆచార్యులు, వేణుగోపాల ఆచార్యులు వరలక్ష్మి అమ్మవారి అష్టోత్తర పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్కా జితేందర్ గుప్తా, పుల్లూరి ప్రభాకర్ రావు, జిగురు సదానందం, అంతం రాజిరెడ్డి, పుల్లూరి శ్రీనివాస్,ఎదులాపురం వెంకటేష్ మరియు ఆండోల్ గోష్ఠి మహిళా సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో ఘనంగా వరలక్ష్మీ వ్రతం...



**చేగుంట ఆగష్టు 8 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో వరలక్ష్మీ వ్రతం వేడుకలను ఘనంగా నిర్వహించారు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వరలక్ష్మి వ్రత వేడుకలను నిర్వహించారు అందరూ కూడా సిరిసంపదలతో అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగరాజు, రేణుక, లింగమూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణన్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటి హుజురాబాద్ మండల అధ్యక్షునిగా పల్లె సతీష్




**హుజూరాబాద్/ జమ్మికుంట, ఆగస్టు 08( మన వార్త ప్రతినిధి):**
సమాచార హక్కు చట్టం హుజురాబాద్ మండల అధ్యక్షునిగా హుజురాబాద్ మండలం పెద్దపాపయ్య పల్లె గ్రామానికి చెందిన పల్లె సతీష్ నీ నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ కమిటీ ప్రజల కులాలు ప్రవేశించేందుకు మరియు సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వాన్ని ఇబ్బందాల ప్రకారం పౌరులకు లభించాల్సిన ప్రయోజనాలను పొందడంలో సహాయపడేందుకు కృషి చేస్తుంది ముఖ్యంగా శివ శక్తి మరియు అసూ శక్తి రంగాలలో పనిచేస్తున్న ప్రజల గృహ కుటుంబ సమస్యలు పరిష్కరించేందుకు మరియు వారి సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తుంది ఈ సందర్భంగా తన నియామకం పట్ల పల్లె సతీష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కమిటీ విధానాలను పటిష్ఠం చేయడంలో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో తన పూర్తి సేవను అంకితం గా ఉపయోగించుకుంటానని తెలిపారు అదేవిధంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి, రాష్ట్ర అధ్యక్షులు సురా స్రవంతికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మనోభావాలు దెబ్బతీసే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు...




**-ఎస్సై సిరిసిల్ల అశోక్...**
**ఇల్లంతకుంట, ఆగస్టు 8 (మన వార్త ప్రతినిధి)** సోషల్ మీడియా,వాట్సాప్ గ్రూపుల్లో అసభ్యకరమైన,అవమానపూర్వక పోస్టులు చేసిన ఇద్దరు వ్యక్తులపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం,6-8-2025 బుధవారం రోజున ముస్కానిపేట గ్రామానికి చెందిన సామనపల్లి శంకర్ (కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు) తనపై “మన ఊరు మన మండలం” అనే వాట్సాప్ గ్రూపులో ఇల్లంతకుంట గ్రామానికి చెందిన మహమ్మద్ సాదుల్ అనే వ్యక్తి అవమానకరమైన మెసేజ్‌లు పంపినట్లు ఫిర్యాదు చేశారు.అదే రోజు నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త రాజు అనే వ్యక్తి మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై మార్ఫింగ్ వీడియోలు,ఫోటోలు అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టి ఇతరుల మనోభావాలు దెబ్బ తినే విధంగా చేశారని ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట గ్రామానికి చెందిన సామనపల్లి శంకర్ శుక్రవారం రోజున దరఖాస్తు ఇవ్వగా వారి ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూప్ లలో ఎవరైనా వ్యక్తులు,పార్టీలను,కులాలను,ప్రాంతాలను అవమానించే విధంగా పోస్టులు లేదా ఫార్వర్డ్ చేస్తే చట్టం ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# అసంపూర్తిగా గ్రామపంచాయతీ భవనాలు



- శిథిలావస్త భవనాల్లోనే కార్యకలాపాలు...
- నిధులు లేవు అనే సాకుతో నిలిచిన నిర్మాణాలు...
- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది, గ్రామస్తులు...
- కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం,అధికారుల నిర్లక్ష్యం...

జమ్మికుంట, ఆగస్టు 08( మన వార్త ప్రతినిధి సంపత్): జమ్మికుంట మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం అసంపూర్తిగా ఉన్నాయి. నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. పలు గ్రామాలలో పటిష్టమైన భవనాలు లేక శిథిలావస్థ భవనాలలోనే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి టిఆర్ఎస్ సర్కార్ నూతన భవనాలకు నిధులు మంజూరు చేసింది. పెద్దంపల్లి,విలాసాగర్, కోరపల్లి గ్రామాలలో గ్రామపంచాయతీ నూతన భవనాలకు నిర్మాణాలు చేపట్టారు. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం, అధికారుల నిర్లక్ష్యంతో పంచాయితీల భవనాలు పూర్తి కావడం లేదు. నిధులు సరిపోవడం లేదనే సాకుతో నిర్మాణాలను మధ్యలోనే వదిలేసినా అధికారులు, ప్రజాప్రతిని పట్టించుకోవడం లేదు.

**ఏడు ఏళ్ళైనా పూర్తికాలే...**

పెద్దంపల్లి గ్రామంలో ఏడు సంవత్సరాల క్రితం గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణానికి పనులు చేపట్టారు. సదరు కాంట్రాక్టర్ నిధులు సరిపోవడం లేదనే సాకుతో పనులను మధ్యలోనే వదిలేశారు. ఈ కారణంగా భవనం అసంపూర్తిగా మిగిలిపోయింది. పంచాయితీ పాత భవనంలోనే అరకొర వసతులతో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీకి వచ్చే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా విలాసాగర్ గ్రామంలో పంచాయితీ నూతన భవన నిర్మాణం అసంపూర్తిగా ఉన్నది.




**ప్రారంభించారు, తాళాలు వేశారు...**

కోరపెల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతో పంచాయితీ నూతన భవన నిర్మాణం చేపట్టి హడావుడిగా, అట్టహాసంగా ప్రారంభించారు. భవనంలో విద్యుత్తు,నీటి వసతి వంటి చిన్నచితక పనులు ఆగిపోయాయి. దీనితో ఆదిలోనే హంస పాదములా మారింది. నూతన భవనానికి తాళం వేసి శిధిలావస్థలో ఉన్న పాత భవనంలోనే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.సిబ్బంది ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

**నిధులు వచ్చాయి పనులు ప్రారంభం కాలే...**

వావిలాల గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవనానికి నిధులు మంజూరు అయ్యాయి. కానీ భవన నిర్మాణానికి మోక్షం రావడం లేదు. దేవుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నట్టు అనే చందనంగా తయారయింది. అధికారుల నిర్లక్ష్యంతో పంచాయితీ భవనాలు అసంపూర్తిగా మిగిలాయి. ప్రజలు,సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు స్పందించి అసంపూర్తిగా మిగిలిన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఏడు సంవత్సరాల క్రితం గ్రామ పంచాయితీ నూతన నిర్మాణానికి సదరు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు.నిధులు సరిపోవడం లేదనే సాకుతో నిర్మాణం పనులు మధ్యలోనే వదిలేశారు.గ్రామపంచాయతీ కిటికీలు,తలుపులు తిప్పుపట్టి శిథిలావస్థకు చేరాయి.ఒకే గదిలో ఒక ప్రక్క సామాగ్రి వుండటంతో కార్యదర్శి విధులు నిర్వర్తిస్తున్నారు.వర్షాలు కురవడంతో పంచాయితీ లోకి నీరు చేరుతుంది.అధికారులు స్పందించి నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేసేలా చూడాలని కోరారు.

**పెద్దంపల్లి గ్రామస్తులు..**



దొడ్డే రవీందర్



సింగిరెడ్డి జగన్‌రెడ్డి

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మెదక్ ఆర్డివో రమాదేవి



**రామాయంపేట,ఆగస్టు 6 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో బుధవారం మున్సిపల్ ప్రత్యేక అధికారి మెదక్ ఆర్డిఓ రమాదేవి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్డీవో నాలుగవ వార్డును క్షేత్రస్థాయిలోసందర్శించారు. పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అలాగే ప్రతి వార్డులో దోమల నివారణ కొరకు ఫాగింగ్ చేయాలన్నారు. డ్రైనేజీలలో బ్లాక్ హెూల్స్ గుర్తించి వాటిని క్లియర్ చేయాలన్నారు. అలాగే భూభారతి సదస్సులలో రైతులు అందజేసిన వినతి పత్రాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో రైతులు ఫిర్యాదు చేసిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి, ఆర్ ఐ మమ్మద్ గౌస్, రెవెన్యూ సిబ్బందిహాపాల్గొన్నా

## హెూటల్ యజమానులు నాణ్యత పరిమాణాలు పాటించాలి గజ్వేల్ సిఐ రవి కుమార్



**గజ్వేల్ ఆగస్టు 06 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో వివిధ హెూటల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన గజ్వేల్ సిఐ రవి కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూటల్ నిర్వాహకులు నాణ్యమైన వస్తువులు వాడాలని,పరిశుభ్రత పాటించాలని ప్రజల ఆరోగ్యం ముఖ్యం అని, నాణ్యత పరిమాణాలు పాటించని హెూటల్స్ పై తగు చర్యలు తీసుకోవడం జరిగిందనిహాఅన్నా

## ఆదాయపు పన్ను బిల్లు 2025 ఉపసంహరణ

మొదటి పేజీ తరువాత...

తీసుకున్నది.మరోవైపు సెలెక్ట్ కమిటీ చేసిన సిఫార్సులతో ఆదాయపు పన్ను బిల్లు 2025 కొత్త వెర్షన్‌ను సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు బీజేపీ ఎంపీ, సెలక్ట్ కమిటీ అధ్యక్షుడు బైజయంత్ జే పాండా తెలిపారు. కొత్త చట్టాన్ని ఆమోదించిన తర్వాత దశాబ్దాల నాటి పన్ను నిర్మాణాన్ని సులభతరం చేస్తుందని, చట్టపరమైన గందరగోళాన్ని తగ్గిస్తుందని చెప్పారు. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, ఎంఎస్ఎంఈలకు సంబంధించిన అనవసరమైన వ్యాజ్యాలను నివారించడానికి కొత్త ఆదాయ పన్ను బిల్లు సహాయపడుతుందని వెల్లడించారు.

## ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపించింది.. 9 కోట్లు కోల్పోయిన వృద్ధుడు...


మొదటి పేజీ తరువాత...

చేసింది.డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆ వ్యక్తి అడిగినప్పుడు, సూసైడ్ చేసుకోనున్నట్లు దినాజ్ బెదిరించింది. అయితే ఆ సమయంలోనే జాస్మిన్ అనే మరో మహిళ కూడా ఆ వృద్ధుడితో చాటింగ్ మొదలుపెట్టింది. దినాజ్ స్నేహితురాలిని అని ఆమె చెప్పింది. హెల్ప్ చేయాలని కోరగా ఆ వృద్ధుడు ఆమెకు డబ్బులు పంపాడు. ఏప్రిల్ 2023 నుంచి జనవరి 2025 వరకు ఆ వృద్ధుడు.. సుమారు 8.7 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశాడు. 734 సార్లు లావాదేవీలు నిర్వహించాడు. అతని దగ్గర ఉన్న మొత్తం డబ్బును పోగొట్టుకున్నాడు. ఆ తర్వాత ఆ వృద్ధుడు తన కోడలి దగ్గర 2 లక్షలు తీసుకుని మహిళకు చెల్లించాడు. మళ్లీ కొడుకు దగ్గర 5 లక్షలు తీసుకుని ఆ మహిళకు ట్రాన్స్‌ఫర్ చేశాడు.అనుమానంతో తండ్రి గురించి కొడుకు ఆరా తీశాడు. అయితే సైబర్ ఫ్రాడ్ జరిగినట్లు తెలుసుకున్న వృద్ధుడు షాక్‌లోకి వెళ్లాడు. ప్రస్తుతం అతనికి చికిత్స చేయిస్తున్నారు. ఆ వృద్ధుడు మతిమరుపు వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. జూలై 22వ తేదీన ఈ కేసులో సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారిస్తున్న పోలీసులు.. కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. ఒకే మహిళ నాలుగు రకాల పేర్లతో చాటింగ్ చేస్తూ ఆ వృద్ధుడిని మోసం చేసినట్లు గుర్తించామ్నారు.

## కామెర్లతో యువతి మృతి

చేతబడి చేశాడనే అనుమానంతో యువకుడిని కొట్టి చంపిన బంధువులు.

మొదటి పేజీ తరువాత...



చేశాడు కనుకే ఆ యువతి ఎంత ఖర్చు పెట్టినా బతకలేదని కొందరు అనుమానించారు. చేతబడి చేశాడనే అనుమానంతో బాలికకు సంబంధించిన ఏడుగురు బంధువులు కలిసి రాజును చితకబాదారు. తీవ్రంగా గాయపరిచారు. దెబ్బలు బాగా తగలడంతో రాజు చనిపోయాడు. మృతదేహాన్ని బుసురాయి గుట్టలలో పడవేశారు. పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి అక్కడి నుంచి మృత దేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోర్ట్ మార్టం కోసం ఇల్లందుకు తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఆ యువతి అంతక్రియలు చేసిన ప్రదేశంలోనే రాజుని హతమార్చడంతో గ్రామస్తులతో కలసి పోలీసులు గుట్టల్లో, అడవుల్లో ఆరు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లి.. మృతదేహాన్ని డోలికి కట్టి తీసుకువచ్చారు.

# పడుకునే ముందు అరటిపండు తింటే ఏమవుతుందో తెలుసా..?



అరటిపండును పేదవాడి ఆపిల్ అంటారు..అన్ని కాలాలు, అన్ని వర్గాల వారికి అతి తక్కువ ధరలో అందుబాటులో ఉండేది అరటి పండు. ఇందులో పుష్కలమైన పోషకాలు నిండివున్నాయి. అరటిపండులో పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బి6, ఫైబర్ మరియు మాంగనీస్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. ఇది ఆరోగ్యానికి మంచిది. అనేక ప్రయోజనాలను కలిగి ఉంటుంది. అలాంటి అరటి పండును రాత్రి నిద్రపోయే ముందు తినడం నిద్ర, జీర్ణక్రియ, మొత్తం ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది. దీనికి సంబంధించిన మరింత సమాచారం ఇక్కడ తెలుసుకుందాం..మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది: అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది సెరోటోనిన్‌గా, మెలటోనిన్‌గా మారుతుంది. ఇవి నిద్రను నియంత్రించడంలో సహాయపడే న్యూరోట్రాన్స్‌మిటర్‌లు.కండరాల సడలింపు: అరటిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. ఇవి కండరాలను సడలించే లక్షణాలకు ప్రసిద్ధి చెందిన ఖనిజాలను కలిగి ఉంటాయి. పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ కండరాలు విశ్రాంతి తీసుకోవడానికి, మరింత ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: అరటిపండ్లు మితమైన గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే అవి నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి. పడుకునే ముందు ఒక్క అరటిపండు తినడం వల్ల రాత్రంతా రక్తంలో చక్కెర స్థాయిలలో వచ్చే చిక్కులు, క్రాష్‌లను నివారించవచ్చు. సంతృప్తిని ప్రోత్సహిస్తుంది: అరటిపండ్లు ఫైబర్ మంచి మూలం. పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల రాత్రి సమయంలో ఆకలి బాధలను నివారిస్తుంది. దాంతో మరింత ప్రశాంతంగా నిద్రపోయేలా చేస్తుంది. పోషకాలు సమృద్ధిగా: అరటిపండ్లు విటమిన్లు సి, బి6, పొటాషియం, మాంగనీస్ వంటి అవసరమైన పోషకాలతో నిండి ఉన్నాయి. పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ శరీరానికి ఈ పోషకాలు అందుతాయి, ఇది మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహిస్తుంది.

## 2028కి కూడా పుష్ప3 రావడం కష్టమే..!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, లెక్కల మాస్టారు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం పుష్ప. తొలి పార్ట్ 2021లో రిలీజైంది. ఏ మాత్రం అంచనాలు లేకుండా రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళు రాబట్టింది. ఇందులోని పాటలు, డైలాగులు, యాక్షన్ సీక్వెన్స్ లు పాన్ వరల్డ్ రేంజ్ లో ఫేమస్ కావడంతో పుష్ప2 చిత్రానికి క్రేజ్ పెరిగింది. ఇక ఈ మూవీ గత ఏడాది విడుదలై ఇండియన్ సినిమా బాక్సాఫీస్ రికార్డులు కొల్లగొట్టింది. ఏకంగా రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇక పుష్ప 2 సినిమా ఎండింగ్ లో పుష్ప 3 కూడా ఉంటుందని చిన్న హింట్ ఇచ్చారు మేకర్స్. 2028లో పుష్ప 3 సినిమాను విడుదల చేస్తామని రాబిన్ హుడ్ ప్రమోషన్లలో భాగంగా మైత్రి మూవీస్ నిర్మాత రవిశంకర్ చెప్పుకొచ్చారు. అయితే బన్నీ, సుకుమార్ బిజీ షెడ్యూల్ చూస్తే పుష్ప 3 చిత్రం 2028కి రావడం డౌటే అనిపిస్తుంది. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పూర్తి కావాలంటే ఎలా లేదన్నా రెండేళ్లు పైన పడుతుంది. అట్లీ సినిమా పూర్తయ్యాక బన్నీ.. త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేయనున్నాడు. ఈ చిత్రం చేస్తే పుష్ప 3 అనుకున్న టైమ్‌కి రావడం కష్టం. అట్లీ సినిమానే దాదాపు 2027 దాకా చేసేలా కనిపిస్తుంది. ఇక త్రివిక్రమ్ చిత్రం ఎంత లేదన్న ఏడాదిన్నర సమయం తీసుకుంటుంది. మరి పుష్ప 3 ఎప్పుడు సెట్స్ మీదకు వెళుతుంది, ఎప్పుడు పూర్తై థియేటర్స్‌లోకి వస్తుంది. చూస్తుంటే 2028 లో పుష్ప 3 సాధ్యం కాదు సరికదా అసలు అప్పటికి సెట్స్ మీదకు వెళ్లడం గొప్పే అంటున్నారు. అయితే పుష్ప2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో పుష్ప 3 కోసం అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పుష్ప రాజ్ మేనియాని మరోసారి తెర మీద చూసేందుకు ఫ్యాన్స్ ఉవ్విళ్లూరుతున్నారు. కాని బన్నీ కమిటైన సినిమాలని బట్టి చూస్తుంటే 2028లో పుష్ప3 రావడం కష్టమే అని తెలుస్తుంది. ఇక సుకుమార్ పుష్ప2 తర్వాత ఏ ప్రాజెక్ట్ స్టార్ట్ చేయలేదు. రామ్ చరణ్‌తో తన తదుపరి మూవీ చేయనున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం చరణ్. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది చేస్తున్నాడు. ఇది పూర్తయ్యాక సుకుమార్– రామ్ చరణ్ కాంబో ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది.

## ‘కాంతార’ నుంచి కనకవతిని పరిచయం చేసిన మేకర్స్



కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం ‘కాంతార చాప్టర్ –1. 2022లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్?గా నిలిచిన ‘కాంతార’ సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా వస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 02న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఈ సినిమాలో నటిస్తున్న కథానాయక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేశారు మేకర్స్. రుక్మిణి వసంత్ ఇందులో కనకవతిగా కనిపించబోతున్నట్లు ప్రకటించారు. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

## విడాకుల వార్తలపై స్పందించిన నటి సంగీత



సీనియర్ నటి సంగీత, ఆమె భర్త, సింగర్ క్రిష్ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఇటీవల వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై నటి సంగీత స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఈ సందర్భంగా తన భర్త క్రిష్‌తో కలిసి దిగిన ఒక ఫొటోను సోషల్ మీడియా వేదిక పంచుకుంది. గతంలో సంగీత తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో సంగీత క్రిష్ అని ఉన్న పేరును సంగీతగా మార్చడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ మేము బాగానే ఉన్నట్లు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. సినిమాల విషయానికి వస్తే.. ఆచర్య, మసూద, వారసుడు తదితర చిత్రాలతో ఇటీవల ప్రేక్షకులను అలరించింది ఈ భామ.

## క్రిస్ వోక్స్ ను అభినందించిన భారత ఆటగాళ్లు



భారత్–ఇంగ్లండ్ మధ్య జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఇద్దరు ఆటగాళ్లు అందరి హృదయాలను గెలుచుకున్నారు. గాయాలతోనే బ్యాటింగ్‌కు దిగి తమ జట్టుకు అండగా నిలవడానికి ప్రయత్నించిన టీమిండియా ఆటగాడు రిషభ్ పంత్, ఇంగ్లండ్ బౌలర్ క్రిస్ వోక్స్ ను చాలా మంది క్రీడాభిమానులు ప్రశంసించారు. ఓవల్ మైదానంలో జరిగిన చివరి మ్యాచ్‌లో ఒంటి చేత్తోనే బ్యాటింగ్ వచ్చిన క్రిస్ వోక్స్ తాజాగా మాట్లాడాడు. తాను గాయంతోనే బ్యాటింగ్‌కు రావాల్సిన పరిస్థితుల గురించి స్పందించాడు. ‘గాయంతో నేను బ్యాటింగ్‌కు రావాలనుకోవడం సరైన నిర్ణయమే అని భావిస్తున్నా. ఇంకా, వంద పరుగులు చేయాల్సి వచ్చిన పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వెళ్లాల్సి వచ్చినా నేను బాధపడేవాడిని కాదు. నేనే కాదు.. ఇతర దేశాలకు చెందిన ఆటగాళ్లైనా ఇలాగే చేస్తారని అనుకుంటున్నా. నొప్పితోనే బ్యాటింగ్‌కు రావడంపై గిల్ నన్ను అభినందించాడు. భారత ఆటగాళ్లందరూ నన్ను ప్రశంసించారు. నా ఫొటోకు ఇన్‌స్టాగ్రామ్‌లో రిషభ్ పంత్ సెల్యూట్ ఎమోజీ పెట్టాడు’ అని వోక్స్ చెప్పాడు. అలాగే మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో జరిగిన సంభాషణ గురించి కూడా వోక్స్ మాట్లాడాడు. ‘చివరి టెస్ట్ మ్యాచ్ ముగిసిన తర్వాత గిల్‌తో మాట్లాడా. నీకు ఇది గొప్ప సిరీస్‌గా మిగిలిపోతుందని ప్రశంసించా. జట్టును ముందుండి నడిపించావని, బ్యాటింగ్‌లో రాణించి మంచి సోపర్ట్ ఇచ్చావని ప్రశంసించా’ అని వోక్స్ చెప్పాడు. చివరి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ సమయంలో క్రిస్ వోక్స్ భుజానికి గాయం అయిన సంగతి తెలిసిందే.

## ఎప్పటికీ ఎల్లో జెర్సీలోనే ఆడుతా ఎంఎస్ ధోనీ



చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్ ఎంఎస్ ధోనీ.. ఆ జట్టుతోనే భవిష్యత్తులో కొనసాగనున్నాడు. ఇటీవల జరిగిన ఓ ఈవెంట్‌లో అతను ఆ క్లారిటీ ఇచ్చాడు. 2008 నుంచి ఐపీఎల్‌లో చెన్నై టీమ్‌తోనే ధోనీ ఆడుతున్నాడు. అతని సారథ్యంలో ఆ జట్టు అయిదుసార్లు టైటిల్ కూడా నెగ్గింది. అయితే గత కొన్ని సీజన్ల నుంచి సీఎస్కే జట్టు సరిగా పర్ఫార్మ్ చేయడం లేదు. దీంతో ధోనీ కెప్టెన్సీ సామర్థ్యంపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. చివరి సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ .. సీఎస్కే కెప్టెన్‌గా బాధ్యలు చేపట్టాడు. ధోనీ కెరీర్ ముగిసిందా అన్న అనుమానాలకు అతనే తెరదింపాడు. మళ్లీ పసుపు రంగు జెర్సీలోనే ఐపీఎల్ ఆడుతారా అని అడిగిన ప్రశ్నకు ఎంఎస్ ధోనీ సమాధానం ఇచ్చారు. తన నిర్ణయం తాను తీసుకునేందుకు చాలా సమయం ఉందని, ఎప్పుడూ ఎల్లో జెర్సీలోనే ఆడుతానన్నాడు. క్రికెట్ ఆడినా, ఆడకపోయినా.. తన జర్నీ ఎల్లో జెర్సీలోనే కొనసాగుతుందన్నాడు. నేను, సీఎస్కే ఒకే దగ్గర ఉన్నామన్నారు. చెన్నై జట్టుతో రిలేషన్ పెరిగిందని, ఓ వ్యక్తిగా ఎదగడానికి ఆ అనుభం ఎంతో సహకరించిందని, క్రికెటర్‌గా చాలా ఇంప్రూవ్ అయ్యానని, చెన్నైకి ఇది మంచిదే అని, తనకు కూడా వ్యక్తిగతంగా మంచిదే అని ధోనీ పేర్కొన్నాడు. 2025 సీజన్‌లో పాయింట్ల పట్టికలో చెన్నై జట్టు చివరి స్థానంలో నిలిచింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com